



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 9 జూలై 2025 పేజీలు 10


ఆగస్టు 19న కామారెడ్డిలో

## బీసీల సింహగర్జన

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిర్ణయంపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వచ్చే నెల ఆగస్టు 19న కామారెడ్డిలో బీసీల సింహగర్జన నిర్వహిస్తున్నామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వకుండా ఈ నెల 10న జరిగే క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల పై నిర్ణయం తీసుకునేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మంగళవారం బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండు యాదవ్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఇతర బీసీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు.. బీసీల 42 శాతం రిజర్వేషన్లను జీవో ద్వారా కాకుండా రాజమార్గంలో కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల గణనతో రిజర్వేషన్లకు అడ్డంకులు తొలగిన, కాంగ్రెస్ ముందుకు పోకపోవడం గర్హనీయమని అన్నారు. రిజర్వేషన్లు కల్పనపై న్యాయ సమీక్షను సైతం అధిగమించే అవకాశం ఉన్నా ,కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేయడం లేదని అన్నారు. ఎన్నికల హామీ మేరకు రాజ మార్గంలో తమకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లకు మతాంశాలు జోడించి బిజెపి ప్రభుత్వం ఆమోదించకపోవడం తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తుందని చెప్పారు. ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు లేని అభ్యంతరం బీసీల రిజర్వేషన్లకు ఎందుకు వస్తుందని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల తమ మొండి వైఖరిని వీడాలని కోరారు. ఈనెల 22న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర కార్యవర్గ మరియు విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. మిగతా 2లో

# ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

- నగరాన్ని అందంగా ఉంచడంలో జిహెచ్ఎంసి వర్కర్లది కీలకమైన పాత్ర : మంత్రి పొన్నం ప్రభాకర్
- వర్కర్లు కిట్స్ తప్పక సద్వినియోగం చేసుకోవాలి : మేయర్ గద్వాల్ విజయలక్ష్మి





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం బంజారాహిల్స్ కొమురం భీం భవన్ లో జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందికి ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక హెల్త్ క్యాంప్ లో మంత్రి ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. ఆరోగ్య పరీక్షలు చేసే క్యాంప్ లో అధునాతన యంత్రాలు, సిబ్బందికి ఇచ్చే మందులు తదితర వాటిని మంత్రి పరిశీలించారు. అనంతరం జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బందికి వ్యక్తిగత పరికరాల కిట్స్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వీ.కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేసారు. మిగతా 2లో

# చర్చకు రాక రేవంత్ రెడ్డి పారిపోయాడు

## సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఘాటు విమర్శలు



సోమాజిగూడ/మేజర్న్యూస్: : సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బహిరంగ చర్చకు పిలిచి తాను వచ్చినా, ఆయన మాత్రం ఢిల్లీకి పారిపోయారని ఎద్దేవా చేశారు.?

**చర్చకు వచ్చిన నేను, పారిపోయిన సీఎం:** "రాష్ట్ర రైతుల సమస్యలపై చర్చిద్దాం" అంటూ రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించానని, కానీ చర్చ సమయానికి సీఎం ఢిల్లీకి వెళ్లిపోయారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. "రావలేని పరిస్థితిలో ఏ మంత్రిని అయినా పంపుతారని భావించాం. కానీ రేవంత్‌కు చర్చ చేయడం రాదు. రచ్చ చేయడమే తెలుసు," అని వ్యాఖ్యానించారు.

**18 నెలలలో ఒక్క హామీ నెరవేర్చని ప్రభుత్వం:** "గత 18 నెలల నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన నడుస్తోంది. 70 లక్షల మంది రైతులను దగా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఒక్కదాన్ని కూడా అమలు చేయలేకపోయారు," అని ఆరోపించారు.

**రైతుల ఆత్మహత్యలు, ఎరువుల కొరత:** "రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత వ్యవసాయం చేయలేక 670 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల కొరత రైతులను వేధిస్తోంది. ఆధార్ కార్డు చూపించి ఒక్క బస్తా ఎరువు కోసం రైతులు క్యూలో నిలబడుతున్నారు," మిగతా 2లో

# జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం

- ఉత్సాహంగా పాల్గొన్న లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు
- మెగా ర్యాలీ అనంతరం పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమం
- విద్యార్థులకు ప్రోత్సాహక సర్టిఫికెట్లు ప్రధానం చేసిన జిహెచ్ఎమ్‌సి స్వచ్ఛ భారత్ మిషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ యశశ్రీ







వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జగృతి అభ్యుదయ సంఘం 16 సంవత్సరాల సుధీర్ఘ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం కొత్తపేట లోని లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్ వేదికగా 2025 వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విధ్యార్థులు పలు పర్యావరణ పరిరక్షణ నినాదాలతో ప్ల కార్డులను ప్రదర్శిస్తు కొత్తపేట పురవీధుల్లో మెగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు స్కూల్ యాజమాన్యం నడుం బిగించింది. తదనంతరం ఇస్మాయిల్ గురూజీ సభాధ్యక్షతన నిర్వహించిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిహెచ్ఎమ్‌సి స్వచ్ఛ భారత్ మిషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ మతి యశశ్రీ మాట్లాడుతూ మనం పీల్చే ప్రాణవాయువు కొరత రాకుండా ఉండాలంటే చెట్లను పెంచడం ఒక్కటే మార్గమన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు దరిచేరవని అన్నారు. ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువుల వాడకం మానేసి తిరిగి వాడుకునే వస్తువులను మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ విషయాలను గుర్తించి చిన్న వయస్సు నుండే విధ్యార్థులను పర్యావరణ అనుకూల జీవన శైలి వైపు అడుగులు వేయిస్తున్న లోటస్ ల్యాప్ స్కూల్ యాజమాన్యం, జాగృతి అభ్యుదయ సంఘం సేవలను ఆమె కొనియాడారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగస్వాములు ఐన స్కూల్ విధ్యార్థులకు జాగృతి రూపొందించిన సర్టిఫికెట్‌లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో జాగృతి అభ్యుదయం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భావన శ్రీనివాస్, గోపాల్ దాస్ రాము, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ మతి స్వప్న, అనిత, శోభన్‌బాబు, స్వచ్ఛ భారత్ టీమ్ మెంబర్ జయశ్రీ, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చర్చకు రాక రేవంత్ రెడ్డి పారిపోయాడు

**మొదటి పేజి తరువాయి :**

అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.**రైతు భరోసా, రుణమాఫీ దొర్లిన పథకాలు:** కోడంగల్ నియోజకవర్గంలోనూ రైతు భరోసా అందని 670 మంది రైతుల వివరాలను తీసుకొచ్చానని, లక్షల మంది రుణమాఫీ పొందలేదని అధికారిక జాబితాలతో ఆధారాలు సమర్పించానని వెల్లడించారు. **రేవంత్‌కు బేసిక్ నాలెడ్జ్ లేదు:** "ఇరిగేషన్ ప్రాజెక్టులపై ప్రశ్నలు అడిగిన తీరు చూస్తే బేసిన్ ఏమిటో, బేసిక్ ఏమిటో తెలియని స్థితిలో ఉన్నారు సీఎం. బూతులు మాట్లాడడం తప్ప, రైతుల కోసం మాట్లాడడం రాదన్న విషయం ఇవాళ స్పష్టమైంది," అని వ్యాఖ్యానించారు. **తెలంగాణ ఉద్యమ సిద్ధాంతాలను తుంచివేత:** "నీళ్లు, నిధులు, నియామకాలు అనే తెలంగాణ ఉద్యమ మూల సూత్రాలను రేవంత్ వక్రీకరించాడ. చంద్రబాబుకు నీళ్లను పంపిస్తూ, తెలంగాణ రైతులను మోసం చేస్తున్నాడు. బోనస్ రాక, పంట అమ్ముకునే దిక్కులేక రైతులు నష్టపోతున్నారు," అని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇందిరమ్మ రాజ్యం అంటే ఇప్పుడు అక్రమ అరెస్టులు:** "బహుజన యువకుడు నల్లబాలు న్యాయమైన పోస్ట్‌కి రీ ట్వీట్ చేసినందుకు అరెస్టు అయ్యాడు. ఇది ప్రజాస్వామ్యం కాదు, అది 'ఇందిరమ్మ ఎమర్జెన్సీ'," అని అన్నారు.
**రేవంత్‌కు మరో అవకాశం , సమయం, ప్రదేశం మీరు చెప్పండి:** "మీరు చెప్పిన ఏ ప్రదేశానికైనా వస్తాం. చర్చకు మేము సిద్ధం. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాస్తూ రైతులను దగా చేసినందుకు కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి," అని డిమాండ్ చేశారు.చివరగా మాట్లాడుతూ "నేనేం ఒంటరిగా లేను. కేసీఆర్ తయారుచేసిన గులాబీ దండును ఎవరితోనైనా చర్చకు సిద్ధంగా ఉంచాం. కానీ రేవంత్‌కు దమ్ము లేదు. సవాళ్లు విసరడం కాదు, నిలబెట్టుకోవడం నేర్చుకోండి," అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల కమలాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, దాసోజు శ్రావణ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎంపీ వద్దీ రాజు రవిచంద్ర , అర్.ఎస్ . ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... హైదరాబాద్ మహానగరాన్ని జిహెచ్ఎంసి వర్కర్లు పరిశుభ్రంగా ఉంచుతున్నారని అన్నారు. జీహెచ్ఎంసీ లో పని చేస్తున్న ప్రతి శానిటేషన్ సిబ్బంది కి ఆరోగ్య పరీక్షలు చేస్తూ నెల వారి మందులు ఇచ్చే కార్యక్రమం ప్రారంభమైందని అన్నారు. మీ ఆరోగ్యాన్ని కాపాడడానికి తీసుకున్న నిర్ణయం లో భాగంగా మీ అందరి జీతాలు పెంచాలనే ఆలోచన ప్రభుత్వంలో ఉందన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు పోతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న మీ పట్ల సానుకూలంగా ఉన్నట్టు పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడితే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు రానున్నట్లు మంత్రి తెలిపారు. అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయని, హైదరాబాద్ లో స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కొన్ని స్లమ్స్ డెవలప్ చేస్తూ అక్కడ నిర్మాణాలు చేపట్టి మీకు ఇవ్వాలని ప్రణాళికలు చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కి పెట్టుబడులు వస్తున్నాయంటే పారిశుధ్య కార్మికులు అద్దం లెక్క హైదరాబాద్ ను ప్రపంచానికి చూపెడుతున్నారన్నారు. మీ పిల్లలు చదువుకోవడానికి గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచామని, రాష్ట్రంలో అర్హులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మీ పిల్లలకు చదువులు ఇబ్బంది ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గురుకులాల్లో సీట్లు ఇచ్చి చదివించే బాధ్యత మాది అని పారిశుధ్య కార్మికులకు మంత్రి హామీ ఇచ్చారు.అనంతరం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... శానిటేషన్ సిబ్బంది తరచుగా ఆరోగ్య సమస్యలకు గురి కాకుండా జాగ్రత్తలు పాటిస్తూ ప్రభుత్వం అందజేసిన కిట్స్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. వర్షాకాలం కావడంతో వ్యాధులు ప్రబలకుండా ముందునుండే జాగ్రత్తలు పాటించాలని క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్మికుల ఆరోగ్యం విషయంలో జిహెచ్ఎంసి ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణ తో పాటుగా కార్మికులు అకాల మరణం పొందిన వృద్యప్య దృష్ట్యా పని చేయలేక పోయిన వారి కుటుంబ సభ్యుల కి తిరిగి ఉపాధి కల్పించేదుకు జి హెచ్ ఎం సి నిర్ణయం తీసుకున్నట్లు మేయర్ పేర్కొన్నారు.నగర వ్యాప్తి పెరిగినందున కార్మికుక సంఖ్య ను పెంచేందుకు చర్యలు తీసుకున్నట్టు మేయర్ తెలిపారు.జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... శానిటేషన్ కార్మికులతో పాటుగా వెటర్నరీ, ఎంటమాలోజి విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు కూడా తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పంపిణీ చేసినట్టు కమీషనర్ పేర్కొన్నారు. వర్షాకాలం కావడంతో శానిటేషన్ సిబ్బంది నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ తమ ఆరోగ్యం కాపాడుకోవాలని, అందుకుగాను ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిహెచ్ఎంసి పరిధిలో మొదటిసారిగా బంజారాహిల్స్ పరిధిలోని 450 మంది శానిటేషన్ సిబ్బంది జిహెచ్ఎంసి ఫ్రంట్ లైన్ వర్కర్లు భావించి వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఖర్చు కు వెనుకాడకుండా ఆరోగ్య రక్షణ కు ప్రాధాన్యత ఇచినాట్కి చేస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.ప్రభుత్వం అందజేసిన కిట్స్ లను తప్పక సవినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే జిహెచ్ఎంసి పరిధిలో ఎక్కువగా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య స్టాల్స్ లలో కంటి, పంటి, ఆర్థో, టి. బి, లేప్రసి, బి.పి, షుగర్, గైనిక్, బెస్ట్ క్యాన్సర్ వంటి టెస్టులు శానిటేషన్ వర్కర్లకు వైద్యులు చేపట్టి వైద్య సేవలను అందించినట్లు జిల్లా కలెక్టర్ హరి చాందన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, టీబీ నివారణ అధికారి చల్లా దేవి, అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ లు డాక్టర్ విజయనిర్మల, డాక్టర్ మురళీధర్, లెప్రసీ అధికారి డాక్టర్ రాధా కిషన్, తహసీల్దార్ అనిత రెడ్డి, జిహెచ్ఎంసి, అధికారులు , సిబ్బంది ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సాంస్కృతిక విధానం కావాలి




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సంస్కృతిని నిర్మించేది ముగ్గురు వ్యక్తులు శాస్త్రజ్ఞుడు, కళాకారుడు, శ్రామికుడు లికళాకారులులి అంటే భావాలను బట జయించలేదు భావాలతో మాత్రమే ప్రపంచాన్ని జయించగలరు" ఇది ప్రభుత్వాలు గుర్తెరిగి మసులుకోవాలని తెలంగాణ లో సమగ్ర సాంస్కృతిక విధానం తేవాలని ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ చంద్ర కుమార్ అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆద్వర్యంలో తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశం నకు జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ తెలంగాణ పోరాట గడ్డపై విష సంస్కృతి విలయతాండవం చేస్తుంది దీనికి పిల్లల నుండి పెద్దల వరకూ బానిసలవుతున్నారు దీనికి బాధ్యులు ఎవరు? కాషాయం ,కార్పొరేట్ కలిసిపోతున్నారు ఈ సమయంలో పురోగమన భావాలు ఎవ్వరూ ప్రచారం చేయ్యాలి మానవీయ విలువలు బోధించాలి ప్రభుత్వాలు తక్షణమే కళాకారులతో ప్రచార యాత్రలను చేపట్టాలి తెలంగాణ లో జానపద జానపద అకాడమీ, బాలల సాహిత్య అకాడమీ, సంగీత నృత్య అకాడమీ ,లలిత కళల అకాడమీ ,ఫోటోగ్రఫీ చిత్రకళ అకాడమీ తక్షణమే ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారి ప్రత్యేక నిధులు విధులు సమకూర్చాలి అని డిమాండ్ చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్.వినయకుమార్ గారు మాట్లాడుతూ ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి యుండి అబ్బాస్ మాట్లాడుతూ.. తెలంగాణ కళాకారుల సంక్షేమం 11 ఏళ్లుగా కళాకారులకు ఏమి అందలేదు గుర్తింపు కార్డు వృద్ధాప్య పింఛన్లు జీవన భృతి బస్సు రైలు ఉచిత ప్రయాణ సౌకర్యాలు కనీసం కల్పించాలని కోరారు

# మ్యారేజ్ బ్యూరో పాత్ర కీలకం



ముషీరాబాద్ న్యూస్ : వివాహాలు కుదురుచడంలో మ్యారేజ్ బ్యూరో పాత్ర చాలా ముఖ్యమైందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు.తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సావనీర్ ఆవిష్కరణ, అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం మంగళవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్ సావనీర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లిళ్లు కుదురుచే సమయంలో వధూవరుల పూర్తి వివరాలను తీసుకోవాలని సూచించారు.వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తన సభ్యులకు ఏ విధంగా వివాహాలు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందో వివరించారుఈ కార్యక్రమంలో రాష్ట్ర జూనియర్ నాయకుడు ముద్దపురం మదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆగస్టు 19న కామారెడ్డిలో

# బీసీల సింహగర్జన

**మొదటి పేజి తరువాయి :** లక్ష మందితో కామారెడ్డి లో నిర్వహించే సభకు బీసీలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ జేఏసీ చైర్మన్ కోల జనార్ధన్, బోయహక్కుల సమితి అధ్యక్షుడు గోపి, జాతీయ ప్రధాన కార్యదర్శి సుధాకర్ ముదిరాజ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు తగినట్లుగా ప్రభుత్వ ఏర్పాట్లు

## -టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులకు తగినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. ఉజ్జయిని మహంకాళి దేవస్థాన ఈఓ మనోహర్ రెడ్డి బోనాల ఆహ్వాన పత్రికను కోట నీలిమకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూలై 13,14 తేదీల్లో జరగనున్న బోనాల పండుగ, రంగం, ఘటాల ఊరేగింపుకు హాజరైన అమ్మవారి అనుగ్రహం పొందుతామన్నారు. ఉజ్జయిని మహంకాళి దేవస్థానంలో బోనాల సమర్పణ, రంగం,అమ్మవారి అంబారి ఊరేగింపులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. లక్షలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు. ప్రభుత్వం కూడా అన్ని శాఖల సమన్వయంతో ఉత్సవాలకు ఏర్పాట్లను చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

# రాబోవు బోనాల పండుగను పురస్కరించుకుని డివిజన్-4లోని దేవాలయాలవద్ద మరమ్మతు పనులు - జి.ఎం. జమీల్ అల్తాఫ్ హుస్సేన్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు బోనాల పండుగను పురస్కరించుకుని యుద్ధ ప్రాతిపదికకింద జలమండలి డివిజన్-4 పరిధిలోని అన్ని సెక్షన్ల పరిధిలోగల అమ్మవారి ఆలయాలవద్ద సివరేజీ సమస్యలను తమ సెక్షన్ మేనేజర్ల ఆధ్వర్యంలో శరవేగంగా చేపట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని జలమండలి రెడ్‌హిల్స్ డివిజన్-4 జనరల్ మేనేజర్ జమీల్ అల్తాఫ్ హుస్సేన్ మంగళవారం తన కార్యాలయంలో "మేజర్‌న్యూస్"కు తెలిపారు. సివరేజీ మ్యాన్‌హోల్ కవర్లను దిగుడు,ఏగుడు లేకుండా భూమికి సమాంతరంగా మ్యాన్‌హోల్ కవర్లను సరిచేసే మరమ్మతు పనులను చేపడుతున్నామని,ఏయిర్ టెక్ వాహనాలను రంగంలోకి దింపి, మ్యాన్‌హోళ్లలో నిండిపోయిన సిల్ట్ మట్టిని ఏత్తివేయడమేగాక, మురికినీరు స్తంభించకుండా తగిన మరమ్మతు పనులు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. తాను గత కొన్ని రోజుల క్రితమే డివిజన్ -4 జి.ఎం.గా పదవి బాధ్యతలు స్వీకరించడవల్ల, డివిజన్‌లోని అన్ని సెక్షన్లలో పర్యటించి, అన్ని సమస్యలను తమ కిందిస్థాయి అధికారులను అడిగి తెలుసుకుంటున్నానని ఆయన చెప్పారు. బోనాల పండుగ సమయంలో రోడ్లమీద మురికినీరు పొంగిపొర్లకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు,బస్తీల్లో ఏదైనా సివరేజీ సమస్యలు ఉంటే, తమ సెక్షన్ మేనేజర్‌నుగాని,డిజిఎంనుగాని,తననుకూడ సంప్రదించవచ్చని జి.ఎం. జమీల్ అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు.



# యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దేశ ప్రగతికి దిక్సూచి అయిన యువతకు ఉజ్వల భవిత ఉందని, విద్య, ఉద్యోగం, ఉపాధి రంగాల్లో రానిస్తూ, తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం రాజీవ్ గృహకల్ప నివాసులు వరలక్ష్మి కుమారుడు సంతోష్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ,పీతాని శ్రీనివాసరావు, కుమార్ యాదవ్, మంగా శ్రీనివాసరావు, శ్రీశైలం యాదవ్, ప్రేమ్ కుమార్, మహిపాల్, రఘు, వెంకట్ రెడ్డి, ఆటో శ్రీను, గౌస్, రామా నాయుడు, సుధాకర్, సుదర్శన్, చిరంజీవి, రామ చంద్రనాయక్, నాగభూషణం, ఏడుకొండలు, భుజంగరావు, శివ నాగరాజు యాదవ్, రాధా, జ్యోతి, మార్తమ్మ, సరిత రెడ్డి, నవ్య, సత్యవతి, చిన్ని, వరలక్ష్మి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## అసెంబ్లీని సందర్శించిన మేఘాలయ రాష్ట్ర అసెంబ్లీ బృందం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మేఘాలయ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యేల బృందం మంగళవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ని సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నర్సింహా చార్యులు బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనసభ ,శాసన మండలి మందిరాలను చూపించి విషయాలను వివరించారు. తదనంతరం శాసనసభలోని కమిటీ హాల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సమావేశంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విధి విధానాలు కాగ్ నివేదికలపై జరుపుతున్న చర్చల వివరాలు సమీక్షించుకున్నారు. అసెంబ్లీ సమావేశాల తీరుతెన్నుల గురించి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రజా పథకాలు, జరుగుతున్న అభివృద్ధిపై పరస్పరం పీఏసీ చైర్మన్ గాంధీ వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, ప్రత్యేక రాష్ట్రం ఉద్దేశ్యాలను, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఔన్నత్యం గురించి మేఘాలయ అసెంబ్లీ సభ్యుల బృందానికి సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మేఘాలయ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ చార్లెస్ పిన్గ్రోప్, ఎమ్మెల్యేలు శ్రీ లహ్కామెన్ రింబుల్, రూపా ఎం. మార్క్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఆర్థిక సహాయం



హయత్ నగర్, మేజర్ న్యూస్: అండర్ 13 డబుల్స్ విభాగంలో నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పొద్దుటూరి అన్య, వైభవ్ రమ్యని మంగళవారం నాగోల్ లోని ఉప్పల నివాసంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త సన్మానించారు. ఇద్దరికీ తలో రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను అభినందించారు. జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి హర్ష , క్రీడాకారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## బసవ తారక్ నగర్‌లో పర్యటించిన సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి గతంలో బసవతారక నగర్ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని పలువురు సీపీఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్నారని, తాను అధికారంలోకి వస్తే వెంటనే బసవ తారక నగర్ ప్రజలకు తమ స్థలంలోనే ఇళ్లను కట్టించి ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పుడు పేదల గుడిసెలను కూల్చి ఆక్రమించాలని చూస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పేదలకు తమ స్థలంలోనే సొంత ఇళ్లను కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలను కొందరు వ్యక్తులు మభ్యపెడుతూ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇంత తంతు జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు కానీ, పోలీసులు కానీ స్పందించడం లేదని, వెంటనే పేద ప్రజల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి యాదయ్య, శేర్లింగంపల్లి జోన్ కార్యదర్శి సి శోభన్ ,నాయకులు డిగ జగదీష్,కె.,కృష్ణ కె.,శ్రీనివాస్ ,వరుణ్, అతిక్ అహ్మద్, కృప,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## సమస్యాత్మక ప్రాంతాల్లో జలమండలి అధికారుల పర్యటన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ ఫిర్యాదు మేరకు జలమండలి అధికారులు గన్ఫౌండ్రీ డివిజన్ లోని పలు సమస్యాత్మక బస్తీల్లో మంగళవారం పర్యటించారు. డివిజన్లోని నేతాజీ నగర్, పూల్ బాగ్, నవత్ పాడు బస్తీలలో మేనేజరు అబ్దుల్లా హస్మి తలహా ,వర్కింగ్ ఇన్స్పెక్టర్ మసూద్ లు సీవరేజ్ ,మంచినీటి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు బస్తివాసులు అధికారులకు తమ సమస్యలను వివరించారు. అనంతరం నేతాజీ నగర్, నవత్ పాడు బస్తీలలో ఏర్పాటు చేస్తున్న నూతన సేవరేజ్ లైన్ నిర్మాణం పనులను పరిశీలించి, గ్రావిటీ ప్రకారం లైను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు . ప్రజల నుండి సేకరించిన ఫిర్యాదులను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భీ ఓం ప్రకాష్, మహిళా నేతలు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
0.S.N0.488 OF 2025
BETWEEN:
Bondala Sravanthi And 3 others ... PLAINTIFFS
AND
THE TAHSILDAR, Balapur Mandal And another ... DEFENDANTS
D-2 ALL CONCERNED
The Plaintiffs herein had filed the above suit seeking to declare the Plaintiffs as legal heirs of Late Bondala Bhaskar in respect of Plot No. 110, admeasuring 167 Sq.Yds, or 139.63 Sq.Mtrs, in Sy.Nos. 117 & 118., situated at Badangpet Village, Saroornagar Mandal (old) Balapur Mandal (new) Under Badangpet gram panchaayath R.R.District and bounded on NORTH: Plot No.109; SOUTH: Plot No.111, EAST: 25" wide Road and WEST: Plot No. 93. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 25.07.2025 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
(BY ORDER OF THE COURT)
M/s PRASHANTH.B, A.DHEERAJ YADAV, Advocates
Office at: Plot No.1, Dawoodkhanguda, Badangpet Village, Balapur Mandal, Ranga Reddy District. Phone:91 772 81 224

# 'సీఎంఆర్ఎఫ్'తో మెరుగైన వైద్య సేవలు : ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు 'సీఎంఆర్ఎఫ్' తో మెరుగైన వైద్య సేవలను పొంద వచ్చునని మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అన్నారు. నేరేడ్ మెట్ డివిజన్ కు చెందిన మహ్మద్ ఖలీల్, నవ్య అనా రోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం అవసరమైన ఆర్థిక సహాయం అర్థిస్తూ బాధితులు, సీఎంఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. దీనిని పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తన సహాయనిధి ద్వారా బాధితులు ఎం.డి ఖలీల్ కు రూ 2,50,000, నవ్యకు రూ 1,10,000 మంజూరు చేశారు. సంబంధిత ఎల్ ఓసీ పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..అనారోగ్యంతో బాధపడుతున్న నిరు పేదలకు 'సీఎంఆర్ ఎఫ్' ఓ వరమన్నారు. సీఎంఆర్ఎఫ్ ను పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, జెఎసి వెంకన్న, జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి, చిందం శ్రీనివాస్,జనార్దన్, నవీన్ తదితరు లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి ఆలయ 10వ వార్షికోత్సవ వేడుకలు

జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయ 10వ వార్షికోత్పవ వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. ఆలయ చైర్మన్, మాజీ ఉప మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, ఆలయ అర్చకులు ఉన్నికృష్ణన్ నంబూత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుంచి గణపతి హోమం, స్వామివారికి అభిషేకం, అష్టభిషేకం, కలశ అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 18 మెట్లను అందంగా అలంకరించి పడిపూజ, దీపారాధన, హరివరాసనంను ఘనంగా జరిపించారు. సదాచారి గురుస్వామి ఆధ్వర్యంలో భజనలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈపూజాకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్గౌడ్, మాజీ మేయర్ దొంతగాని శాంతిగౌడ్, నాయకులు శ్రీకాంత్యాదవ్, బండకింది ప్రసాద్గౌడ్, ఎడ్ల శ్రీనివాస్రెడ్డి, కుతాడి సాయి. బింగి సతీష్గౌడ్, కోట్ల చెన్నారెడ్డి, సిద్దేశ్వర, నరేష్, రాజశేఖర్, పాండురంగం, ఆంజనేయులు, విరేశం, బొయిన్పల్లి నర్సింహులు, రాజశేఖర్చారి, రమేష్చారి, రాజు, చందర్రావు,



సింగన్న బాలరాజ్, రమేష్గౌడ్, ఎల్లస్వామి, నర్ర మహేష్, ఆలయ కమిటి సభ్యులు జిమ్మల దేవేందర్రెడ్డి, సుధాకర్గౌడ్, నవీన్కుమార్, రంగ శ్రీమాన్, పూజారి రాజు, చెన్నారెడ్డి, గుండ భిక్షపతి, నరిశెట్టి కిరణ్కుమార్, రెడ్డిశెట్టి మహేష్గుప్తా, కోట శ్రీనాథ్, ఎస్ సంతోష్గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పౌరాణిక పద్య నాటకాలను భవిష్యత్ తరాలకు అందించాలి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 8 : పౌరాణిక పద్య నాటకాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ పౌరాణిక నటుడు కుందుర్తి వెంకటకృష్ణ అన్నారు. శివాని ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగు పౌరాణిక పద్యనాటకాల ప్రదర్శనలు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుందుర్తి వెంకటకృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాని ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. పౌరాణిక పద్య నాటకాలను కాపాడుతున్నారని తెలిపారు. సభకు ముందు శ్రీకృష్ణరాయబారం , సత్య హరిచంద్రయము స్మశాన ఘట్టం పౌరాణిక పద్య నాటకలను ప్రదర్శించారు. అనంతరం ఆషాఢ శుద్ధ ఏకాదశి సంధ్భరంగా కళాకారులకు సన్మానంతో పాటు సాదా వీరమణికి స్వర్ణకంకణ ప్రధానం చేశారు. కార్యక్రమంలో శివాని ఆర్ట్స్ డైరెక్టర్ హరిప్రసాద్ , ప్రముఖ పౌరాణిక నటుడు మొవ్వ దేమూఢ సూరి , మన్నె సర్వేశ్వర్ రావు, రంగక్షేత్ర వ్యవస్థాపకులు, జెవిస్వీ శివప్రసాద్, సహజ నటీమణి ఎస్. వీరమణి, టివి., సినీ, రంగస్థల నటులు శివాని ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు బపనిపల్లి పరమేశ్వర్ శివాని ఆర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ పాండవుల హరిప్రసాద్, నటుడు జలదంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఆధ్వర్యంలో సిల్క్ వస్త్ర తయారీపై విద్యార్థులకు అవగాహన

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : విద్యార్థులు పట్టు పురుగులు, సిల్క్ ఎలా తయారవుతుందో తెలుసుకొని అవగాహన పెంచుకున్నారు. మంగళవారం శ్రీనగరాకాలనీలోని సత్యసాయినిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీలో ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సిల్క్ ఎగ్జిబిషన్లో గ్రోయింగ్ రూట్స్ స్కూల్ విద్యార్థులకు సెంట్రల్ సిల్క్ బోర్డ్ ప్రతినిధులు మధుకుమార్, ఆలీ పట్టు పరిశ్రమపై అవగాహన కల్పించారు. పట్టు పురుగులు, సిల్కో రకాలు, ఏ ప్రాంతంలో ఎలాంటి సిల్క్ ఉత్పత్తులు ఉంటాయో, సిల్క్ మార్క్ వేసిన నాణ్యమైన పట్టు వస్త్రాలను చూపించి పలు అంశాలను వివరించారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సిల్క్ వస్త్రాలు, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీలో చేనేతకారుల సిల్క్ ఉత్పత్తుల్లో సిల్క్ బోర్డ్ ఆమోదించిన వాటిని మాత్రమే వినియోగదారులకు




అందిస్తారని, ప్రతిఒక్కరూ చేనేతకారుల ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ సిల్క్ బోర్డ్ సభ్యులు, నిర్వాహకులు వినయ్ కుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# షఫీనగర్లో బీఆర్ఎస్ నాయకుల పర్యటన



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని షఫీనగర్ లో మంగళ వారం బీఆర్ఎస్ నాయకులు పర్యటిం చారు. ఈ సందర్భంగా వారు స్ధానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనం తరం నాయకులు మాట్లాడు తూ..స్ధానికులు తమకు విన్నవించిన బోరు, రోడ్డు, డ్రైనేజీ సమస్యలను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్క రిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, కిరణ్, పింటూ, మారుతి ప్రసాద్, దుర్గేష్, స్వామి, శ్రీధర్, బస్తీవాసులు విజయలక్ష్మి, వసం త, లావణ్య, లలిత, మణికంఠ, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# సోనాలికా ట్రాక్టర్లు రికార్డు స్థాయి అమ్మకాలు




కొండాపూర్ మేజర్ న్యూస్ : భారతదేశంలో నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్గా నిలిచిన సోనాలికా ట్రాక్టర్స్, 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 43,603 ట్రాక్టర్ల అమ్మకలతో రికార్డు సృష్టించింది. ఏప్రిల్-జూన్ 2025 మధ్యకాలంలో ఈ కంపెనీ సాధించిన గణనీయమైన పురోగతి, రైతుల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక ఇంజనీరింగ్తో తయారు చేసిన హెవీ డ్యూటీ ట్రాక్టర్లకు నిదర్శనం.రుతుపవనాల వల్ల ఖరీఫ్ సీజన్లో పంటలు బాగుండే అవకాశాలు ఉన్నాయని, రైతులు పంట అవసరాలకు తగిన ఉత్పత్తి పొందేలా చర్యలు కొనసాగుతున్నాయని కంపెనీ తెలిపింది. పంజాబ్లోని హోషియార్పూర్లో ఉన్న ప్రపంచంలోని నంబర్ 1 పూర్తిగా ఇంటిగ్రేటెడ్ ట్రాక్టర్ తయారీ ప్లాంట్లో ప్రతి 2 నిమిషాలకు ఒక ట్రాక్టర్ను విడుదల చేస్తున్నామని వెల్లడించింది. ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, "రైతుల ప్రయాణంలో శాశ్వత మార్పులు తీసుకురావడమే మా లక్ష్యం. రుతుపవనాలు మంచి ఆశలు కలిగిస్తున్నాయి. రాబోయే రోజుల్లో రైతుల ఆదాయం మెరుగుపడేందుకు ఇది తోడ్పడుతుంది" అని తెలిపారు.

# పారిశుధ్య కార్మికులకు శానిటేషన్ కిట్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి మేజర్ న్యూస్: కార్పొరేటర్ సామల హేమ సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు అధికారులతో కలిసి శానిటేషన్ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు కావాల్సిన సేఫ్టీ కిట్స్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు. వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల కొరకు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని జిహెచ్ఎంసి అందించిన ఈ కిట్లను ప్రతి పారిశుధ్య కార్మికుడు ధరించాలని సూచించారు. వర్షాకాలం సందర్భంగా క్రిమి కీటకాల నుండి సంరక్షణ కొరకు కిట్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ. వెంకటేష్ , ఎస్.ఎఫ్.ఐ. జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# పూజారి సోమయ్యకు ఘనంగా జన్మదిన వేడుకలు

## సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్డే విషెస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో పూజారి సోమయ్య పుట్టినరోజును మిత్రులందరు కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా తో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం సోమయ్య తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. పుట్టినరోజుకు హాజరై తనకు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం ,దేవరు ప్పుల విజయ్ కుమార్, గడ్డమీద సత్యనారాయణ, దేవరుప్పుల కుమార్ , పయ్యావుల సత్తయ్య, దేవరుప్పుల బాలకృష్ణ ,మల్లేష్ గౌడ్, తండు అంజయ్య గౌడ్, ఎరుకల అంజయ్య గౌడ్, దొడ్డ వెంకటేశ్వర్లు, కొండ హంశారామ్ , ఉప్పు శేఖర్, ఆర్టీసీ రాములు ,గంగాధర్ , దయాకర్, అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఆపత్కాలంలో ఆపన్న హస్తం



కొంపల్లి మేజర్ న్యూస్ : అనారోగ్య సమస్యతో పాటు ఆర్థిక సమస్యతో బాధపడుతున్న నిరుపేదలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కెపి వివేకానంద ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అందజేస్తూ ఆపత్కాలంలో ఆపన్న హస్తంగా ఆదుకుంటున్నారు. 126 జగద్గిరిగుట్ట డివిజన్ దేవమ్మ బస్తీ కాలనీకి చెందిన మహదేవ్ నారాయణ తండ్రి మహదేవ్ పండరీనాథ్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 1.50 లక్షల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని మంగళవారం చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణ సాయంతో కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులుగా నిలిచిన నేత, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ముఖ్యమంత్రి సహాయ నిధి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, చింతల్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, శ్రీవెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, పాపులు గౌడ్, సంపత్ రెడ్డి, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల మనసులో చెరగని ముద్ర వేసుకున్న మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన మహనీయుడు, పేదల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రగతినగర్, రాజీవ్ గృహకల్పలోని వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాలలో మహారాజుగా నిలిచి పేద ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్, వీరబాబు గౌడ్, రవీందర్ రెడ్డి, సాగర్ రెడ్డి, బండ్ల విజయ్ కుమార్, నారాయణరెడ్డి, రఫత్, తులసి దాస్, బొట్టు రవీందర్, ఆదిరెడ్డి, రవికుమార్, ఏ వి రెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేందర్ యాదవ్, అంబారెడ్డి, మందలపు రమేష్, పంగా శ్రీనివాసరావు, శ్రీశైలం యాదవ్, మౌలేశ్వరరావు, సత్య ప్రసాద్, ప్రేమకుమార్, రఘు, మహిపాల్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, పీతాని శ్రీనివాసరావు, వెంకట్ రెడ్డి, ఆటో శ్రీను, గౌస్, రామానాయుడు, సుధాకర్, సుదర్శన్, చిరంజీవి, రామచంద్రనాయక్, నాగభూషణం, ఏడుకొండలు, భుజంగరావు, శివ నాగరాజు యాదవ్, రాధా, జ్యోతి, మార్తమ్మ, సరిత రెడ్డి, నవ్య,సత్యవతి, చిన్ని, వరలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి : వస్కుల మట్టయ్య




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామంటూ పేదల ఇండ్లను కూల్చే ప్రయత్నం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య అన్నారు. శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఒక్క ఉచిత బస్సు తప్ప మిగతా ఐదు గ్యారెంటీల ఊసులేదని అన్నారు. వాటి గురించి ప్రజలు ప్రశ్నిస్తారని ముందుగానే ఏడవ గ్యారెంటీ పేరుతో అమలు చేస్తామని ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని వికాలాంగులకు 6000 రూపాయలు, వితంతులకు వృద్ధులకు 4000 రూపాయల పింఛన్ ఇస్తామని ప్రతి మహిళకు 2500 రూపాయలు నెలసరి జమ చేస్తామని అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు.ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయల ఇస్తామని మోసం చేసిందన్నారు. పొట్ట చేత పట్టుకొని అనేక సంవత్సరాల క్రితం హైదరాబాదు మహా నగరానికి విచ్చేసిన ప్రజానీకానికి ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో అనేక బస్తీలు నిర్మాణం చేస్తే ఆ బస్తీలలో ఉంటున్న ఇండ్లను పడగొట్టి జి ప్లస్ టు ఇందిరమ్మ ఇండ్లు క ట్టిస్తామంటూ రెవెన్యూ, హౌసింగ్ కార్పొరేషన్, జిహెచ్ఎంసి అధికారులు ప్రజల మీద ఒత్తిడి తేవడం సబబు కాదన్నారు. ఇండ్లు నిర్మించుకొని ఏళ్ల తరబడి ఉంటున్న వారికి పట్టాలు ఇచ్చి చట్టబద్ధత చేయడం వదిలేసి ఉన్న ఇల్లు తీసి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామంటూ మోసపూరిత మాటలు చెప్పడం ప్రజల్ని మభ్యపెట్టడం అని ఆరోపించారు. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రధానంగా శేరిలింగంపల్లి ప్రాంతంలో ప్రభుత్వ భూములు భూ కబ్జాదారుల చేతిలో అన్యాక్రాంతమవుతుంటే వాటిని కాపాడి దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వాలని, గత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలో మిగిలి ఉన్న డబుల్ బెడ్ రూమ్లను అందరికీ పంపిణీ చేయాలని ఎంసిపిఐ(యు) డిమాండ్ చేస్తుంటే స్థానిక అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వనం సుధాకర్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య, తాంద్ర కళావతి, వి తుకారాం నాయక్, కర్ర దానయ్య, గ్రేటర్ హైదరాబాద్ సభ్యురాలు బి విమల, మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు జి లలిత, వి అనిత, డి నర్సింహా, బి అరుణ, ఇషాక్, ఏఐఎఫ్ డివై హైదరాబాద్ కమిటీ నాయకుడు దేపూరి శ్రీనివాసులు, విద్యార్థి సంఘం నాయకుడు యం శ్రీకాంత్, పార్టీ సభ్యులు యం రాములు, చైతన్య, ఈశ్వరమ్మ, ఇందిరా, వెంకటేశ్వరరావు, అబ్దుల్లా, ఖాదర్ వలి, జంగయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్రంలో డాక్టర్ సి.కళ్యాణికి పీహెచ్‌డి

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని సి. కళ్యాణి డాక్టరేట్ కు అర్హత సాధించారు. అల్యూమినియం, మాంగనీస్ డోప్డ్ జింక్ ఆక్సైడ్ నానోపార్టికల్స్ యొక్క నిర్మాణ, విద్యుద్వాహక, విద్యుత్, ఆప్టికల్ లక్షణాలపై ఆమె అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఐ.వీ.సుబ్బారెడ్డి, డాక్టర్ మిస్సక్ స్వరూప్ రాజ్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. కో-ప్రెసిపిటేషన్ టెక్నిక్ ఉపయోగించి స్వచ్ఛమైన, డోప్డ్ జింక్ ఆక్సైడ్ నానోపార్టికల్స్ ను సంశ్లేషణ చేయడంపై ఆమె అధ్యయనం దృష్టి సారించిందన్నారు. అల్యూమినియం, మాంగసీసుతో డోప్డ్ జింక్ ఆక్సైడ్ డోపింగ్ ద్వారా నిర్మాణ, విద్యుత్, డైఎలెక్ట్రిక్, ఆప్టికల్ లక్షణాలను గణనీయంగా ప్రభావితం చేసిందని పరిశోధన వెల్లడించినట్టు తెలిపారు. ఈ పరిశోధనలు ఆప్టోఎలక్ట్రానిక్స్, డైఎలెక్ట్రిక్ పరికరాలు, సెన్సార్లు, స్పింట్రోనిక్స్, ఉత్ప్రేరకం, బయోమెడికల్ టెక్నాలజీలలో సంభావ్య అనువర్తనాలను తెరుస్తాయని వివరించారు. డాక్టర్ కళ్యాణి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## మారుతీనగర్‌లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ లో మంగళవారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు.ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్ వద్ద చాలా రోజులుగా పాడైపోయి ఉన్న బోరెవెల్ ను పరిశీలించి మరమ్మత్తు చేయిం చారు. అదే విధంగా కమ్యూనిటీ హాల్ లోని బోర్ వెల్, ఇతర బోరెవెల్స్ సైతం రిపేర్ చేయాలని ఆయన వాటర్స్ వర్క్స్ అధికా రులను ఆదేశించారు. తప్పకుండా మరమ్మ త్తు చేయిస్తామని అధికారులు సమాధానమి చ్చారు. హనుమాన్ దేవాలయం వద్ద ఉన్న రోడ్డులో పర్యటించిన కార్పొరేటర్, సిల్ట్ తీయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు జైకృష్ణ, మహేందర్, బాలకృష్ణ, వెంకట్, శ్రీనివాస్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## భద్రాచలం ఆలయ ఈవోపై దాడిని ఖండిస్తున్నాం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భద్రాచలం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ఈవో పై జరిగిన దాడిని అర్చక ఉద్యోగుల జేఏసీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అర్చక జేఏసీ చైర్మన్ రంగు ఉపేంద్ర శర్మ, అధ్యక్షులు సిహెచ్ బద్రీనాథ్ చార్యులు, కన్వీనర్ రవీంద్ర చార్యులు, అర్చక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాండూరి కృష్ణమాచార్యులు మాట్లాడారు. రాములవారి భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భూఆక్రమణలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న ఈవో ఇతర అధికారులపై దాడులు చేయడం తగదని వారు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించి ఈవో పై దాడులకు దిగిన వారిపై విచారణ జరిపించాలని కోరారు. ఏపీ ప్రభుత్వం భూముల రక్షణలో తెలంగాణ ప్రభుత్వానికి, ఆలయ అధికారులకు అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను సత్కరించిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను మంగళవారం ఆయన ఛాంబర్‌లో ప్రత్యేకంగా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ,ఐఎన్‌టియుసి రాష్ట్ర సెక్రెటరి జనరల్ పి. శివకుమార్‌లు మర్యాద పూర్వకంగాకల్సి ఆయనకు శాలువాకప్పి పూలబోకే అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని,ఖాళీగానున్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, పదోన్నతులుకూడా కల్పించాలని వారు రాష్ట్ర మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను కోరారు.



సిటీ సెంట్రల్ లైబ్రరీ చిక్కడపల్లిలో జరిగిన రేణుక ఎల్లమ్మ బోనాల వేడుకల్లో లైబ్రరీ సీనియర్ ఉద్యోగులు పాల్గొన్నారు
**: ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనేత వైఎస్ఆర్

## ● అధ్యక్షులు పసుపులేటి వీరభాస్కర్‌రావు ● ఓబిసి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ జయంతి



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనేత దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి (వైఎస్ఆర్) అని కాంగ్రెస్ ఓబిసి జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు పసుపులేటి వీరభాస్కర్‌రావు అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా ఓబిసి సెల్ ఆధ్వర్యంలో మంగళవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఘనంగా నిర్వహించారు. బాలాజీనగర్‌లోని వైఎస్సార్ విగ్రహనికి ఓయు జేఏసి చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బాటసారులకు పండ్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలోని ఏరాష్ట్రంలోను అమలు చేయలేదన్నారు. ఆయన ప్రవేశెట్టిన పథకాలతో ఇప్పటికి ప్రజల గుండెల్లో వైఎస్సార్ నిలిచిఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి రెగోటి సురేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ వాసంశెట్టి శ్రీనివాస్, కోశాధికారి యాదగిరి, సినియర్ నాయకులు దేవేందర్‌రెడ్డి, సత్యానారయణ, కోళ్ల నాగరాజు, దామల ప్రభాకర్, సారంగపాణి, నర్సింహులు, తోట భాస్కర్, వెంకటేష్, వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్,: ముఖ్యమంత్రిగా దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి గ 76వ జయంతిని పురస్కరించుకొని కేపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ వంటి వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. బాలాజీ నగర్లో కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో బాలనగర్ లో నాగిరెడ్డి ఆధ్వర్యంలో అల్లాపూర్ మస్తాన్ రెడ్డి, రంగారావు ఆధ్వర్యంలో ప్రాంతాల్లోనూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి రమేష్ హాజరై నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు



కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఖైరతాబాద్‌లో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు



జూబ్లిహిల్స్ న్యూస్ మేజర్ న్యూస్,: ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్‌లోని రాజ్ నగర్‌లో శ్రీ వినాయక ఎస్ఎల్ఎఫ్ మహిళా సమాఖ్య సమావేశం సందర్భంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త మహిళా సంఘాల ఏర్పాటుతో పాటు వడ్డీ లేని రుణాలు అందజేసే అంశం, బ్యాంక్ లింకేజ్ ప్రోత్సాహం, దివ్యాంగుల కోసం ప్రత్యేక సంఘాల ఏర్పాటు, ప్రతి మహిళను ఆర్థికంగా కోటీశ్వరురాలిగా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు తీసుకువస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి గ్రూపుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పెట్రోలు పంపులు, ఇందిరా క్యాంటీన్లు వంటి అవకాశాలను అందించేందుకు సన్నద్ధంగా ఉందన్నారు. నిరక్షరాస్యుల కోసం టాస్ ఉల్లాస్ ద్వారా అక్షరాస్యత సాధించేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా, జీహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మహిళలకు సూచించారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి వ్యాధుల నివారణకు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, సి.ఓ. సురేందర్, ఇంటర్నాలజీ సూపర్వైజర్ సుమన్, ఇతర అధికారులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# చక్రిపురం కాలనీలోని సమస్యలన్నీ పరిష్కరిస్తా

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఎమ్మెల్యేను కలిసిన చక్రిపురం కాలనీ నూతన కార్యవర్గం**



కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం కాలనీలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చక్రిపురం సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షులుగా గడ్డల పాండు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా సోమ సాని అశోక్ ఎన్నికె_నారు. ఈ సందర్భంగా వారు సైనిక్ పురి లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశా రు. వారిని అభినందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకుని వచ్చిన డ్రైనేజీ, రోడ్డు సమస్యలను తప్పకుం డా పరిష్కరి స్తానన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసి డెంట్ రాఘవరెడ్డి, ఉపాధ్య క్షులు కొండారెడ్డి, లాల్ సింగ్, సంయుక్త కార్యదర్శులు బి. భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, కోశాధి కారి జగన్మో హన్ రెడ్డి, ఉప కో శాధికారి యాకయ్య, ఆర్గనై జింగ్ సెక్రటరీలు ఎం.చంద్రరెడ్డి వి.బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో త్వరలో ఏర్పాటు కానున్న సదరన్ సిలికాన్ సంస్థ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో సదరన్ సిలికాన్ సంస్థను నెలకొల్పి సెమి కండక్టర్ల ఉత్పత్తిని ప్రారంభిస్తామని ఆ సంస్థ డైరెక్టర్లు హర్ష్ మాలు, తాహెర్ అలీ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిరిధరి ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్నర్ అంజిరెడ్డి తో కలిసి వివరాలు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా సెమీ కండక్టర్లకు డిమాండ్ ఉందని ఎలక్ట్రానిక్ పరికరాల్లో విస్తృతంగా ఉపయోగించే సెమీ కండక్టర్లకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని అన్నారు. సెమీ కండక్టర్ల తయారీకి ఉపయోగించే ముడి సరుకును (పలుగు రాళ్లను) (క్వార్ట్జ్) దిగుమతి చేసుకుంటున్న చైనా ప్రాసెస్ చేసి వివిధ దేశాలకు అత్యధిక ధరలకు విక్రయిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలోనే నేరుగా సెమీ కండక్టర్లను ఉత్పత్తి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. రెండు సంస్థల భాగస్వామ్యంతో త్వరలోనే ఉత్పత్తి ప్రారంభిస్తామని చెప్పారు. ఇందుకోసం తెలంగాణలో 200 పైచిలుకు ఉద్యోగులతో సంస్థను ప్రారంభిస్తామని చెప్పారు.

# బౌద్ధనగర్ జీహెచ్ఎంసి సిబ్బందికి కిట్లు పంపిణీ

## కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్



సీతాఫలమండి మేజర్ న్యూస్: మంగళవారం డివిజన్ వార్డ్ ఆఫీస్‌లోని జిహెచ్ఎంసి సిబ్బందికి కిట్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొని వారికి కిట్లు అందచేసారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో (డీ.ఈ.) వెంకటేష్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు

## వైఎస్ఆర్ పార్టీ అధికార ప్రతినిధి శ్యామలా



కూకట్ పల్లి మేజర్ న్యూస్, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందింది అన్నా దానికి కారకుడు వైయస్సార్ అని వైయస్సార్ పార్టీ నాయకులు కారుమూరు వెంకటరెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లో వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి యక్కంటి వైఎస్సార్ సీపీ స్టేట్ బూత్ కమిటీ జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలకు వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి శ్యామల కార్మూరు వెంకటరెడ్డి రైజ భారీ కేక్ కట్ చేసి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం లో అటు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పేదలకు ఆరోగ్యశ్రీ కూడా రావడంలేదని ఆయన అన్నారు. అధికార ప్రతినిధి శ్యామలా మాట్లాడుతూ వైయస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన ఆశయాలు నిలవాలి అంటే ఆంధ్రప్రదేశ్ లో మళ్లీ జగన్ ని సీఎం చేయాలని ఆమె కోరారు.

# ప్రతీ పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్న మహోన్నతమైన వ్యక్తి వైయస్ఆర్

## - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ , టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు హాజరై కేక్ కట్ చేసి, వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వైఎస్ఆర్ ఎన్నికల్లో ఓటమి ఎరుగని మహానేత అని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని బలంగా నమ్మిన రైతు జన బాంధవుడుని, ఆయన హయాంలోనే అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు .2003 లో రాష్ట్ర వ్యాప్తంగా మండుటెండలో దాదాపు 1450 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోవడమే కాకుండా పాద యాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు . నిరుపేదల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, ఇళు ్ళ, ఇళ్ల స్థలాలు,పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్సుమెంటు, రైతులకు రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని దక్కించుకున్నారని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా తన ఆఖరి శ్వాస వరకు పరితపించిన జన హృదయ నేత భౌతికంగా లేకపోయిన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక వ్యక్తి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల అడుగుజాడల్లో ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పోరేటర్ దండుగుల యాదగిరి, %ూవీజ% చైర్మన్ పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సంజీవ్ రావు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, జస్వంత్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, గూడెపు నాగరాజు, %ూవీజ% వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, సీనియర్ మహిళా నాయకురాళ్లు జ్యోతి, స్వరూప గౌడ్, బండి సుధ, రేష్మా, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, మధు గౌడ్, మేకల రమేష్, తమ్మినేని ప్రవీణ్, మల్లికార్జున్ యాదవ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, అరవింద్ రెడ్డి, మాట్టే ప్రసన్న, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు రజిత, భారతమ్మ, గుండా జ్యోతి, %ూవీజ% డైరెక్టర్లు ఫణికుమార్, జమీల్, అరుణ్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, కరుణాకర్ నాయుడు, కొప్పిశెట్టి దినేష్, మధు మోహన్, అనిల్ యాదవ్, సుంకన్న, విట్టల్ రెడ్డి, భరత్, పొడుగు అప్పారావు, మహేందర్, పల్లపు వేణు, కొండల్ రెడ్డి, జహింగిర్, జిట్టా సునీల్ యాదవ్, మేకల మైకేల్, అక్బర్, శేఖర్ గజానంద్, కలికోట మహేష్, బాల్ రాజ్, శంకర్, జల్లా శివ, నజీర్, జిబిన్, బాలయ్య, వైయస్ఆర్ అభిమాన సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

## సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత : సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ ఎన్జీఓస్‌కాలనీలో ఉన్న ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఎం.ఎం.జి ఫౌండేషన్, సామాజిక కార్యకర్త, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టిడిపి కంటెస్టెడ్ కార్పోరేటర్ గద్దె విజయ్‌నేత సహకారంతో విధ్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్స్, బిస్కెట్స్, అల్పాహారం తినడానికి కావాల్సిన స్టీల్ ప్లేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సామాజిక వేత్త శ్రీదేవి, రేటినేని వెంకటేశ్వర్‌రావు, టిడిపి సీనియర్ నాయకులు పాల్గొని వారి చేతుల మీదుగా విధ్యార్ధులకు స్టడీ మెటీరియల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ జయమ్మ, నాగరాజు, ప్రసన్న, సురేష్‌చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ సమాజ హితం ప్రతి ఒక్కరు బాధ్యతగా



స్వీకరించాలని, అందులో భాగంగా ప్రతి ఒక్కరు తమకు చేతనైనంతలో పేదలు, అనాధలకు సహాయ సహకారాలు అందజేయాలని ఆకాంక్షించారు.

# అరవింద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు మంగళవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యకలాపాలు, తమ కష్ట నష్టాలను వివరించారు. అసోసియేషన్ వారికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శీలం రామిరెడ్డి, జనరల్ సెక్రటరీ సాయివర్మ, కోశాధికారి రామ్ ప్రసాద్, వైస్ ప్రసిడెంట్ బాలకిషన్, జాయింట్ సెక్రటరీలు రవి, వెంకట్, మాజీ ప్రసిడెంట్‌లు సోమిరెడ్డి, శ్రీధర్, సుమన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహానేత వైఎస్ఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు

## -వైఎస్ఆర్సీపీ ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల



కొంపల్లి, మేజర్ న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన సేవా పాలనతో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసి చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్ఆర్ సీపీ ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ ఆరె శ్యామల అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వైసీపీ నాయకులు సాతాల గోపాల్ ఆధ్వర్యంలో గాజులరామారం డివిజన్ పరిధిలోని మహాదేవపురం చౌరస్తాలో మహానేత వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ అధికార ప్రతినిథులు ఆరె శ్యామల, కారుమూరి వెంకట్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైఎస్ చిత్ర పటానికి ఆరె శ్యామల, వెంకట్ రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. జోహార్ వైఎస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆరె శ్యామల మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, తనను ఆహ్వానించి కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేయడానికి కృషి చేసిన స్థానిక వైసీపీ నాయకులు సాతాల గోపాల్ ను అభినందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ఎన్నో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, పేదలకు వైద్యం ఫ్రీగా చేయించుకునేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ మెంట్, జలయజ్ఞం వంటి కార్యక్రమాలు చేపట్టి తెలుగు ప్రజల గుండెల్లో దైవంగా నిలిచారని కొనియాడారు. ఆ మహనీయుడి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మనందరం ముందుకు సాగాలని ఆరె శ్యామల సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ అభిమానులు ఆదినారాయణ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, రాఘవరెడ్డి, రాజు, సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్, రాజు, దయామని, లలిత, మన్మధరావు, రాంభూపాల్ రెడ్డి, రామాంజనేయులు, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

లక్డీకపూల్ బస్ స్టాప్ పోస్ట్ ఆఫీస్ ఖైరతాబాద్ బడా గణేష్ వెళ్ళే మార్గం లో సులబ్ కాంప్లెక్స్ పెట్టాలని సమాజ సేవకుడు తెలుగురాజ్యం కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోపరాజ రవి ఓ ప్రకటనలో తెలిపారు.సులబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగు తున్నాయని తెలిపారు.ఆర్టీసీ బస్ స్టాప్ కూడా ఉండటం గమనార్హం. జీ హెచ్ ఎమ్ సీ సంభందిత అధికారులు వెంటనే చర్య తీసుకోవాలని కోరారు.

**ముషీరాబాద్ మేజర్ న్యూస్**



ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ పీహెచ్ సీ సందర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటేల రాజేందర్ ను ఏనుగు సీతారాం రెడ్డి దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఏ ఎస్ రావు నగర్ మాజీ డివిజన్ అధ్యక్షుడు రమేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి లు ఎంపీని కలిసిన వారిలో ఉన్నారు

**–కాప్రా, మేజర్ న్యూస్**



ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ డి ఆర్.డి.ఎల్ చౌరస్తాలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతినీ పురస్కరించుకొని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఆర్ డిఎల్ చౌరస్తాకు వైఎస్సార్ చౌరస్తాగా నామకరణం చేశారు...... **కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్..**



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కెపిహెచ్బి టెంపుల్ బస్టాప్ దగ్గర ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు




దివంగత నేత స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా తెట్టెబావి ఆనంద్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్లో, పాపిరెడ్డి నగర్,జగద్గిరిగుట్ట మెయిన్ రోడ్డు వివేకానంద నగర్ డివిజన్, దీనబంధు చౌరస్తాలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు , వి.చంద్రరెడ్డి , కేఎల్ రమణారెడ్డి, జీవన్, పాకల డానియల్, భగవంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నీలం రమేష్, ఆంజనేయులు, సులోచన, కుమారి, శరత్ రెడ్డి, కనక రెడ్డి, సల్మాన్, సునీల్, గజేందర్, వేణుగోపాల్ రెడ్డి, రాజు, ప్రభాకర్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని కేక్ కటింగ్ చేసి పూలమాలలువేసి నివాళులర్పించారు

# హైకింగ్ ట్రయల్ పార్కు సుందరీకరణ పనులు త్వరితగతిన చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన కమిషనర్ ఆర్.వి.కర్ణన్**



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36 లో గల హైకింగ్ ట్రయల్ పార్క్ సుందరీకరణ పనులు త్వరితగతంగా చేపట్టాలని కమీషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖైరతాబాద్ కమీషనర్ జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి తో కలిసి కమీషనర్ పార్కు ను పరిశీలించారు.పార్కు అభివృద్ధి, సుందరీకరణ చేపట్టిన ప్లాన్ లో మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు. రోడ్డు నంబర్ 36 నుండి నడుచుకుంటూ వెళ్లి రోడ్ నెంబర్ 25 వరకు మధ్యలో ఉన్న పార్కులు సందర్శించారు. పార్కు లో విజిటర్స్ కు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా అన్ని విధాలుగా సుందరీకరణ, అత్యవసర పనులు చేపట్టి నిర్దేశించిన కాల వ్యవధి లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కమీషనర్ వెంట ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, సర్కిల్ 18 ఈ ఈ విజయకుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొమరగోని శంకర్ గౌడ్ జ్ఞాపకార్థం

**●పాఠశాలకు బెంచీల బహుకరణ ● పాఠశాలకు మరమ్మతులు ●తమ తాత కొమరగోని శంకర్ గౌడ్ జ్ఞాపకార్థం సమాజానికి సేవలందిస్తాం ● కే ఫౌండేషన్ సభ్యులు అఖిల్ గౌడ్**





హైదరాబాద్ మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో "కే" ఫౌండేషన్ వారు కొమరగొని శంకర్ గౌడ్ జ్ఞాపకార్థం డొనేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలకు విద్యార్థులు కూర్చునే బెంచీలు అందించడం, పలు మరమ్మత్తు పనులను చేయించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా పాఠశాల ప్రాంగణం లో మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథులందరిని "కే" ఫౌండేషన్ సభ్యులు అఖిల్ గౌడ్ శాలువాతో సత్కరించి పూల మొక్కను అందించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా కొమరగొని ఫౌండేషన్ సభ్యులు అఖిల్ గౌడ్ మాట్లాడుతూ తమ తాతయ్య జ్ఞాపకర్థం ఇలాంటి అభివృద్ధి పనులను చేస్తూనే ఉంటాం, దీనికి ప్రతి ఒక్కరి మద్దతు మరియు సహకారం కావాలని, పాఠశాలకు ఎం అవసరం ఉన్నా పిలుపు దూరం లో ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబా,కొమరగొని ఫౌండేషన్ సభ్యులు వెంకటేష్ గౌడ్, అఖిల్ గౌడ్, నితీష్ గౌడ్, మణి తేజ గౌడ్ మరియు ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ శ్యామల, హై స్కూల్ హెడ్ మాస్టర్ రాజశేఖర్ రెడ్డి, గాలి నరహరి, ఉపాధ్యాయులు, ఈశ్వరయ్య, లక్ష్మణ్ యాదవ్, నవీన్ యాదవ్, సత్యనారాయణ,సుధాకర్ భారతమ్మ, కిషోర్, ప్రభాకర్,అజయ్ గౌడ్, వినోద్ కుమార్, సాయిరాం గౌడ్, నితిన్ గౌడ్, కిట్టు గౌడ్, శివకాంత్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పేదల పక్షపాతి మహానేత వైఎస్సార్ : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయాలు చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయాయని, పేదల పక్షపాతి మహానేత వైఎస్సార్ అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డా.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి షాపూర్ నగర్ చౌరస్తా వరకు కాలినడకన బయలుదేరి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సుపరిపాలన, అభివృద్ధి, రజనీతిగ్నమైన ఆలోచనలు ఎప్పటికి మర్చిపోలేనివాన్నారు. వైఎస్ఆర్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళ సంఘాల అభివృద్ధికి పావలా వడ్డీకే రుణాలు అందించారాని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య శ్రీ, 108,104 అలాగే విద్యార్థుల భవిషత్తు దృష్ట్యా ఫీజు రియంబర్స్మెంట్ ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి చాలా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ సంఘాల నాయకురాలు, యువజన సంఘాల నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విజయంలో భాగస్వామ్యం జంటలకు సత్కారం



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ఆరాధన కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో విజయంలో భార్యాభర్తల భాగస్వామ్యం -కార్యక్రమాన్నినిర్వహి ంచారు. 9జంటలను ఈ కార్యక్రమంలో సత్కరించారు. వొదల సత్యనారాయణ-తిరుమల, రామరాజు శ్రీనివాసరావు-లక్ష్మి శ్రీనివాస్, డా.నందకిషోర్ కుమార్-యర్రంశెట్టి వెంకటేశ్వరి, సి.రాజేం ద్రన్-ఆర్.రాజ్యలక్ష్మి, తాళ్ళబత్తుల వెంకటేశ్వరా వు-వీరభద్రకుమారి,జి.శ్రీనివాసన్-ములుగు శివజ్యోతి, వడ్లకొం వెంకట్రావు-స్నేహలత, నడింపల్లి మహేశ్కుమార్, ప్రతిమ,మేకరామకృష్ణ- డా.మేకరాధిక...లను ఘనంగా సత్కరించారు.డా. వోలేటి, లంకలక్ష్మినారాయణ, జి.హనుమంతరావు ,జి.వెంకట్రెడ్డి, సీహెచ్త్రినాథరావు తదితరులు అతిథుగా హాజరయ్యారు. ఎం.న రసింగరావు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌కు ఘన నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం మన్సూరాబాద్ చౌరస్తా వద్ద టిపిసిసి ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల కిషోర్ గౌడ్ అధ్వర్యంలో కొత్తపేట %ఇ% రోడ్డులో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జహంగీర్ బాబు, చెర్కు చిరంజీవి, కృష్ణ రెడ్డి, జావీద్, బాషా తధితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సహోదరులకు సన్మానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బట్టెంగారి మాధవ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన రెడ్డి జాగృతి ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో వివిధ రంగాల్లో గుర్తించబడిన రెడ్డి సహోదరులకు సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో పాటు రెడ్డి జాగృతి, సంక్షేమ సంఘం నాయకులు కేశిరెడ్డి హనుమంతు రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, కేసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ధోంతిరి భాస్కర్ రెడ్డి, ముత్యం వెంకట్ రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, చిదురుప్ప కృష్ణారెడ్డి, పెద్దిబావి వీరారెడ్డి, తనుజ రెడ్డి వడాల, మల్లారెడ్డి విప్ప విష్ణువర్ధన్ రెడ్డి, దొంతిరి సోమిరెడ్డి, వంగూరు శరత్ రెడ్డి, దొడ్ల సాయిరెడ్డి, మహిపాల్ రెడ్డి, వంగేటి మోహన్ రెడ్డి, దుబాల వేణుగోపాల్ రెడ్డి, నల్ల అనంతరెడ్డి, మర్రెడ్డి సతీష్ రెడ్డి తదితరులను ఈ కార్యక్రమంలో సన్మానించడం జరిగింది.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఆటో డ్రైవర్ల ఎన్నికల హామీలను నెరవేర్చాలి

## తెలంగాణ ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆటో కార్మికులు, డ్రైవర్లకు ఇచ్చిన హామీలను మరో రెండు రోజుల్లో జరగనున్న కేబినెట్ సమావేశాల్లో వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఆటో యూనియన్ ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ డిమాండ్ చేశారు. లేకపోతే వచ్చే నెల ఆగస్టులో మంచిర్యాలలో ఆటో బహిరంగ సభను నిర్వహించి, స్థానిక ఎన్నికల్లో ఆటో సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంద రవికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి పథకం వల్ల ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయారని, ఆటో గిరాకీ లేక తమ కుటుంబాలను పోషించుకోలేక ఆర్థికంగా చితికిపోయి అప్పుల పాలై దాదాపు 100 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి ఇంత వరకు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు, కేబినెట్ సమావేశాల్లోగా ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల మేరకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, కొత్త ఆటో పర్మిట్లు మంజూరు చేయాలని, ఇంధన చార్జీల పెంపునకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచడం, రాష్ట్ర ప్రభుత్వమే రవాణా యాప్ ఏర్పాటు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. లేకపోతే వేలాది మంది ఆటో డ్రైవర్లు, కార్మికులతో రాజకీయ పార్టీలకు అతీతంగా ఆగస్టు నెలలో 'ఆటో భారీ బహిరంగ సభ' నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె.దస్తగిరి, నాయకులు ఇమామ్ సాబ్, సాధిక్, రవికుమార్, జార్జ్, ఆశిష్, కార్తీక్, రాజు నాయక్, అనిల్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ పిహెచ్‌సీలో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ప్రారంభం

## కాన్సర్ ను ముందుగా గుర్తిస్తే దీని బారి నుండి బయటపడవచ్చు : ఎంపీ ఈటల రాజేందర్




కాప్రా, మేజర్ న్యూస్: తరుచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ కాన్సర్ ను ముందుగా గుర్తిస్తే దీని బారి నుండి బయటపడవచ్చు అని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. ఐఓసీఎల్ సీఎస్ ఆర్ నిధులతో కుషాయిగూడ ప్రభుత్వ ఆసుపత్రి(జమ్మిగడ్డ) లో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ను మంగళవారం ఆయన, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మా రెడ్డి, ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరే టర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ..ప్రజలకు కనీసం అవసరమైన విద్య, వైద్యాన్ని అందించట మే తమ ధ్యేయమన్నారు. పేద లకు సేవ చేసే డాక్టర్స్ కు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. క్యాన్సర్ నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుం దన్నారు. దీని కోసం అనేక పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కాన్సర్ వస్తే డబ్బులు పోతాయి.. మనిషి పోతాడు అని ఆందోళన చెందకుండా, ముందుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసర మన్నారు. పీహెచ్ సీలలో నిష్ణాతులైన వైద్యులు, సిబ్బంది ఉంటారు. అవసరం అయిన వారందరికీ వైద్య పరీక్షలు చేయాలని ఎంపీ సూచించారు. మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరే షన్ (ఐఓసి) వారు పిహెచ్ సీకి ఈ స్క్రీనింగ్ మిషన్ ను అందజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శోభ, మాజీ ఎమ్మెల్యే లు ఎన్ వీ ఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్ రెడ్డి, తాడూరి శ్రీనివాస్, మంకెన శ్రీనివాస్ రెడ్డి,పియూష్ మిట్టల్, మంకెనా శ్రీనివాస్ రెడ్డి, మహితా డైరెక్టర్ పి.రమేష్ శేఖర్, రెడ్డి, పిహెచ్ సీ ఇంచార్జీ డాక్టర్ రమాదేవి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల హృదయాలలో దేవుడిగా కొలువైన మహానేత 'వైఎస్సార్'

## మాజీ కౌన్సిలర్‌లు ఎస్ఆర్ ప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పేదల పెన్నిధి, సంక్షేమ పథకాల సారధి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయ మని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ లు ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు మంగళవారం వైఎస్సార్ 76 వ జయంతిని నేరేడ్ మెట్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వైస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు ఎస్ ఆర్ ప్రసా ద్, ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎనలేని సేవ చేశారని తెలిపారు. రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ అభయ హస్తం పెన్షన్లు, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకం, రైతులకు రుణమాఫీ పథకం, పేద ప్రజలకు వైద్యానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, 108, 104 సౌక ర్యాలను విజయవంతంగా అమలు చేసి నేటికీ 'వైఎస్సార్' పేదల హృదయాలలో దేవుడిగా కొలువైనారని, ఆ మహానేతను తెలుగు ప్రజలు ఏనాటికి మరచిపోరన్నారు. రాష్ట్రంలో జలయజ్ఞం ద్వారా అనేక సాగు నీటి ప్రాజెక్టులు కట్టి వేలాది ఎకరాలకు నీళ్లు ఇచ్చి రైతులను రాజు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి.చంద్ర శేఖర్, పీసీసీ డెలిగేట్ ఆర్.చంద్రశేఖర్, కుట్టి శ్రీను రాఘవన్, ప్రభ, 136 డివిజన్ ప్రెసిడెంట్ చిర్ర రాజలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ యాది, జనరల్ సెక్రటరీ ప్రవీణ్ జాన్సన్, సోషల్ మీడియా ఇంచార్జి కృష్ణ,బాల్ రెడ్డి, నర్సింగ్ రావు,నారాయణ రెడ్డి,శంకర్ రావు, రాజేష్, మనోజ్, మురళి, జనరల్ సెక్రెటరీ సుధా, మల్లిక,లక్ష్మి, కోటేశ్వరి, సుధా తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 'కామల్ల ఐలన్న' జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత 'కామల్ల ఐలన్న' జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మౌలాలి భరత్ నగర్ లోని పెద్దమ్మ గుడి వద్ద ఆయన జన్మదిన వేడుక ను ఘనంగా జరుపుకున్నారు. పలువురు నాయకులు ఐలన్నను కలిసి పూలబొకే, గజమాల, శాలువాలతో ఘనంగా సన్మా నించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వారందరి ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా దళిత బహుజన నాయకులు మాట్లాడుతూ శ్రామిక ఉద్యమ, బీసీ కెరటం బీసీల బలాన్ని ఐక్యతను ప్రతిబింబిస్తూ వారికి న్యాయం కలగజేయడమే లక్ష్యంగా భవన నిర్మాణ రంగాల కార్మికల బహుజనుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ప్రజల్లో ఏనలేని అభిమానాన్ని కామల్ల ఐలన్న పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ సీనియర్ నేతలు మోనార్ భాగ్యనందరావు, ఉస్మాన్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, అమీనుద్దీన్, ఆదినారా యణ ముదిరాజ్, జోగు శ్రీనివాస్,గద్వాల్ వంశీ ముదిరాజ్, బుద్ధి నర్సింగరావు, దళిత నాయకులు సిలుముల కృష్ణ, నర్సింగ్, లక్ష్మీ నరసయ్య, బీసీ నాయకులు చేగూరి రామ్మో హన్, జినుకుంట్ల రమేష్, కాసర్ల నాగరాజు, పిట్టల భాస్కర్, చెరుకు సాంబరాజు, బండ లక్ష్మీనారాయణ, చుక్క సుధాకర్, బొద్దుల దశరథ, ఈడిగ గోపాల్, సూర వెంకటయ్య, సిహెచ్ వెంకటయ్య, నరసింహచారి, అజిత్, కాశీయాదవ్, శివ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్ ఒక యుగపురుషుడు

## డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి పి.వి. రవిశేఖర్‌రెడ్డి పంజాగుట్టలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ఒక యుగపురుషుడు, మానవతా విలువలు పాటించిన వ్యక్తి, తన రాజకీయ ప్రస్థానంలో విలువలు విశ్వసనీయతకు పెద్ద పీటవేసి తన సంక్షేమ పథకాలతో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కోట్లాది మంతి జీవితాలలో వెలుగును నింపారన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, భరత్ కుమార్, సాయికిరణ్, రమేష్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.



దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం భరత్ నగర్ లోఆయన చిత్రపటానికి జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యు రాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పూలమాల వేసి ఘన నివాళులర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## ఖాజాగూడా జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు బల్లలు,

# ఆఫీసు టేబుల్ అందజేసిన కోమరగౌని వెంకటేష్ గౌడ్,అఖిల్ గౌడ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఖాజాగూడ గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాలు పాల్గొన్నారు. ఖాజాగూడ కు చెందిన కోమరగౌని శంకర్ గౌడ్ రి జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటేష్ గౌడ్ , మనవడు అఖిల్ గౌడ్ పాఠశాలకు బల్లలు,ఆఫీస్ టేబుల్ అందజేశారు. కీర్తిశేషులు శంకర్ గౌడ్ జ్ఞాపకార్థం పాఠశాల ఆవరణలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, అఖిల్ గౌడ్ స్థానిక నేతలు, నాయకులు కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ప్రభుత్వ పాఠశాలకు బల్లలు, టేబుల్ అందజేసిన అఖిల్ గౌడ్ తన దాతృత్వాన్ని చాటుకోవడం జరిగిందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి రు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలన్న ఆలోచన నిజంగా ప్రశంసనీయమైనది అన్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుచుకుంటూ సమాజ సేవలో ముందుంటున్న వెంకటేష్ గౌడ్ గారు, తండ్రికి తగిన తనయుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారని కొనియాడారు. విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివితే రానున్న జీవితంలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకొని చదువుల్లో రాణించి గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బాగా చదివి తల్లిదండ్రుల, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని,ఉన్నత స్థానాలకు ఎదగాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు డొనేట్ చేయడానికి దాతలు ముందుకు వస్తే, తాను సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా,జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రథమ ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, శ్యామలా, ఉపాధ్యాయులు నరహరి,శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, సుధాకర్, అరుణ్, కిషోర్,నవీన్, ప్రభాకర్, సత్తయ్య, పవిత్రమ్మ, నిర్మలమ్మ,యాదయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి బోర్డులో రిటైర్డు అయిన ఏజిఎంను ఓఎస్డిగా కొనసాగించడం ఎంతవరకు సమంజం-సి.ఆర్.స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జలమండలి బోర్డు ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా విదులు నిర్వహిస్తూ రిటైర్డు అయిన సత్యలింగంను తిరిగి ఫైనాన్స్ అండ్ లీగల్ విభాగంలో ఓ.ఎస్.డి.గా కొనసాగించడం ఎంతవరకు సమంజసమని ప్రముఖ సంఘ సేవకురాలు,మహిళా మండలి నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌ను ప్రశ్నించారు. మంగళవారం విజయనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి.ఆర్. స్వరూపారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక రిటైర్డు అయిన ఉన్నతాధికారులు,అధికారులను బి.ఆర్.ఎస్.ప్రభుత్వం తిరిగి వారిని విధుల్లోకి చేర్చుకునే సంస్కృతిని ప్రారంభించిందని,రిటైర్డు అయిన అధికారిని ఇంటికి పంపించకుండా తిరిగి కార్యాలయంలోనే ఉంచుకోవడంతో, అదే శాఖలో పనిచేస్తున్న సీనియర్లకు తగిన అవకాశం లేకపోయిందని ఆమె వాపోయారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిటైర్డు అయిన అధికారులను తిరిగి విధుల్లోకి తీసుకునేవారుకారని,అనుభవంగల అధికారులు అందుబాటులో లేకపోతే,తాత్కలికంగా ఒకటి,రెండు ఏళ్ళపాటు వారిని తిరిగి విధుల్లోకి తీసుకుని,వారి సేవలను వినియోగించుకునేవారని ఆమె గుర్తు చేశారు. జలమండలిలో అయితే ఒ.ఎస్.డి.గా కొనసాగుతున్న సత్యలింగంమాత్రం 2016వ సంవత్సరం నుంచి నేటివరకు అనగా 9ఏళ్ళపాటు విధుల్లోనే కొనసాగుతున్నారని,వృద్దాప్యం పెరిగిపోయి,నడవడానికికూడ ఎంతో ఇబ్బంది పడుతున్న అధికారికి కార్యాలయానికి రావడానికి ప్రత్యేకంగా కారు,మంచి జీతం ఇతరత్రా సదుపాయాలు కల్పించడం,అందుకు జలమండలి ఎం.డి.గారు కూడా నేటివరకుకూడా ఆయన సేవలనే కొనసాగిస్తూ, బోర్డు ఆదాయాన్ని నష్టపరుస్తు న్నారని ఆమె వాపోయారు. ఇలాంటి సంస్కృతి పలు ప్రభుత్వ శాఖల్లోనే యద్దేచ్ఛగా కొనసాగుతుందని,దీనివల్ల నిరుద్యోగుల ఆశయాలను నీరుగార్చ డమేగాక, ఆయా కార్యాలయాల్లోనే విధులు నిర్వహిస్తున్న సీనియర్‌కు ఆలాంటి అవకాశంను అందుకోలేని దుస్థితి నెలకుంటుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు బస్తీల్లో సివరేజీ పైప్‌లైన్,మ్యాన్‌హోల్ ఛాంబర్ రిపేర్‌వంటి కాస్త ఖర్చుతోకూడుకున్న మరమ్మతు పనులు చేపట్టమని స్థానిక ప్రజలు జలమం డలి అధికారులకు విన్నవిస్తే, ప్రస్తుతం బోర్డువద్ద నిధులు లేవంటూ చేతులుదులుపుకుంటున్నా అధికారులు, రిటైర్డు అయిన అధికారులకు సకల సౌకర్యాలు కల్పించి,మంచి జీతాన్ని ఇచ్చి విధుల్లో చేర్చుకోవడంవల్లకూడ బోర్డు ఆదాయానికి భారీ నష్టం వాటిల్లుతుందని ఆమె ఆరోపించారు. జలమండలి బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ ఇకనైనా రిటైర్డు అయిన అధికారులను విధుల్లోనుంచి తొలగించి,వారి స్థానంలో అనుభవం ఉన్న అధికారులను నియమించవల్సిన అవసరం ఎంతో ఉందని ఆమె చెప్పారు. ఈ విషయంలో జలమండలి బోర్డు ఎం.డి.యేగాక, ఇతర శాఖల్లోని ఉన్నతాధికారులుకూడా తమ తమ శాఖల్లో రిటైర్టు అయిన అధికారులు ఉంటే,వారిని వెంటనే విధుల్లోచి తొలగించి,మంచి సమర్థులైన అధికారులను ఆయా స్థానాల్లో నియమించాలని ఆమె డిమాండ్ చేశారు.

# మరుపురాని మహానేతకు ఘన నివాళి

## వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో బండి రమేష్, మస్తాన్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగా మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్‌లో వైఎస్ రాజాశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్‌రెడ్డి, రంగారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు విఠల్‌రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహా యాదవ్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, యూత్ ప్రెసిడెంట్ కరీం, జమీర్‌భాయ్, రవీందర్ ముదిరాజ్, ఆదినారాయణ, రాజారెడ్డి, సుధాకర్, సతీష్‌రెడ్డి, కృష్ణమూర్తి, నాగిరెడ్డి, ధర్మారావు, సాజాద్, జావిద్, నజీర్, గౌస్, అబ్దుల్లా, ఆదిరెడ్డి, పవన్ కుమార్, ఆర్.సత్యనారాయణ, కనకయ్య గౌడ్, అహ్మద్, అనిల్ కుమార్, రమేష్ ఆచారి, పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి

### రూ. 12 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులు

### కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : అల్లాపూర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ అన్నారు. మంగళవారం రాజీవ్‌గాంధీనగర్, ఏ బ్లాక్‌లో ఆమె భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారంతో రూ. 12 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభిచామని తెలిపారు. గత కొంత కాలంగా రాజీవ్‌గాంధీ నగర్ ఏ బ్లాక్‌లో మురుగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిసి యుద్ధ ప్రతిపదికన పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సయ్యద్ జాకీ, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ రియాజ్, కొండయ్య, మల్లేష్, కృష్ణ, నరసింహారెడ్డి, ముత్యాల దుర్గ, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళి




అల్లాపూర్, మేజర్‌న్యూస్ : దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగా అల్లాపూర్ డివిజన్ ఆర్‌కె సొసైటీలో డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్‌కట్‌చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వైఎస్ఆర్ ఒక యుగపురుషుడు, మానవతా విలువలు పాటించిన వ్యక్తి, తన రాజకీయ ప్రస్థానంలో విలువలు విశ్వసనీయతకు పెద్ద పీటవేసి తన సంక్షేమ పథకాలతో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కోట్లాది మంతి జీవితాలలో వెలుగును నింపారన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహా యాదవ్, జమీల్, సుంకన్న, విట్టల్‌రెడ్డి, మహేందర్, భారతమ్మ, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి

కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 08) : మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కొందుర్గు మండల కేంద్రం మహిళ సమాఖ్య భవన ఆవరణలో ఇందిరా మహిళ శక్తి సంబరాలు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలు అన్ని రాంగాలలో ముందుకు సాగే ధిశలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళల మేలు కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎమ్ జయమాలిని, గ్రామ సంఘాల మహిళలు పాల్గొన్నారు.